# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



భూపాలపల్లి, **ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేపూర్ మండలంలోని శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం రోజున శ్రీసీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఈవో బిల్ల శ్రీనివాస్ దేవస్థానం ప్రధాన అర్చకులు తిరుమలగిరి నవీన్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కల్యాణానికి అన్ని ఏర్పాట్లు చేశారు. స్వామివారి కళ్యాణ విగ్రహాలను చేతబూని కళ్యాణ మండపానికి తీసుకుని వచ్చారు. అనంతరం పురోహితులు సాంప్రదాయబద్ధంగా కళ్యాణం జరిపించారు. ప్రతి ఏట జరిగే ఈ కార్యక్రమానికి భక్తులు నలుమూలల నుండి వచ్చి శ్రీరామనవమి వేడుకలను వీక్షించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు దుద్దిల్ల శీను బాబు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోట రాజబాపు, పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ మరియు తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

సోమవారం 7,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 10


# కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం

**-హనుమకొండ జిల్లాలో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాలు.**

**-కల్యాణాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజలు.**



పరకాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



పరకాలలో బంగారు కిరీటం బహూకరిస్తున్న డాక్టర్ వెంకటరత్నం



వంగపహాడ్ లో ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 06, ప్రజా జ్యోతి :**

హనుమకొండ జిల్లాలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండగగా జరిగాయి. ఆదివారం హనుమకొండ జిల్లాతో పాటు మండల కేంద్రలలో శ్రీ సీతా రామచంద్రమూర్తి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



వంగరలో పివి మదన్ మోహన్ రావు



ఆత్మకూరులో కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి



దామెరలో రామకృష్ణారెడ్డి



ప్రగతి సింగారంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దంపతులు



హనుమకొండలో మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్

## కన్నులపండువగా రాములోరి కళ్యాణం

### రామ నామస్మరణతో మారు మోగిన వెలికట్ట



**తొర్రూరు, ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి ) :** తొర్రూర్ మండలం వెలికట్ట గ్రామంలో ఆదివారం శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా రాముల వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది ఈ కళ్యాణంలో స్వామివారికి ఎదురు కోళ్లు విశ్వసేన ఆరాధన పాదప్రక్షాళనం మధుపర్కం నూతన వస్త్రధారణ సుముహూర్తం మాంగల్య ధారణ ముత్యాల తలంబ్రాలు తో అత్యంత వైభవంగా స్థానిక అర్చకులు తొర్రూర్ మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఓలేటి లక్ష్మణాచార్యులు, కోమాండ్ల దామోదర్ రావు, కిరణ్ ,రాజు కుమార్ , రఘువీర్,సంతోష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన ముస్లిం మత పెద్దలు



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 06:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో నిర్వహించిన సీతారామ కళ్యాణ మహోత్సవంలో ముస్లిం మత పెద్దలు మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు పంపిణీ చేశారు. రామాలయం లో శ్రీ సీతరాముల కల్యాణ నికి వచ్చిన భక్తులకు చెల్పూరు ముస్లిం సోదరులు 550 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గ్రామ ప్రముఖులు ముస్లిం సోదరులు పాల్గొనగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన ముస్లిం పెద్దలకు ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

# వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం

### భారతరత్న మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు గ్రామంలో..

**భీమదేవరపల్లి ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి.:** భారతరత్న మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అశేషమైన భక్తులు, గ్రామస్థులతో కన్నుల పండువగా రాములోరి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. మాజీ ప్రధాని పివి స్వస్థలం వంగర గ్రామ కైలాస కల్యాణి క్షేత్రంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను నిర్వహించారు. బ్రహ్మశ్రీ వేణుగోపాల శర్మ నేతృత్వంలో కళ్యాణోత్సవ క్రతువు జరిగింది. వందలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామి వారికి పి.వి.కుటుంబీకుల తరపున పి.వి.మదన్ మోహన్ నూతన వస్త్రాలు బహుకరించారు. అదే విధంగా ముల్కనూరుకు చెందిన వస్త్ర వ్యాపారి చిదురాల అర్జున్ స్వరూప ,సురేశ్ కూడ వస్త్రాలు సమర్పించారు. అంతకు ముందు పాత శివాలయం నుండి ఉత్సవ మూర్తులను కైలాస క్షేత్రం వం- కు బాజా బజంత్రీల మధ్య తరలించారు. కళ్యాణోత్సవ కార్యక్రమంలో వంగర యస్పై గొల్లపల్లి దివ్య, అర్.వెంక టరెడ్డి,సతీష్ రెడ్డి, శ్రీరామోజు మొండయ్య, ఒల్లాలరమేశ్,బుచ్చిరెడ్డి,ఊసకోయిల ప్రకాశ్,కుమార స్వామి,బికె లక్ష్మీనారాయణ,కొండల్,తిరుపతి రెడ్డి,మల్లారెడ్డి, జనార్ధన్, పెరుమాల్లరవి,బిజెపి నాయకులు రామోజు శ్రీనివాస్,చంద్రారెడ్డి,కాల్వ సంపత్,అవుల రాజయ్య,మారెం సతీష్,గిన్నారపు కుమార్,అనీల్ , సుమన్ పాల్గొన్నారు. కైలాస కల్యాణి క్షేత్రం యందు జరిగిన శ్రీ రాములవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రతి సంవత్సరం కూడా పాల్గొని ఆ శ్రీరామచంద్రుని యొక్క ఆశీస్సులు పొందడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి భీమదేవరపల్లి మండల బిజెపి అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ తోపాటు సిద్ధిపేట జిల్లా కౌన్సిల్ నెంబర్ పైడిపల్లి పృధ్విరాజ్ ,హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి , కో కన్వీనర్ వేణుగోపాల్ రావు , అక్కన్నపేట మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు. భీమదేవరపల్లి భీమేశ్వర ఆలయంలో ప్రతి సంవత్సరంలో మాదిరి ఈ సంవత్సరం కూడా శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా బిజెపి నాయకులు మాచర్ల కుమార్ స్వామి నేతృత్వంలో కళ్యాణం ఘనంగా నిర్వహించారు.



## భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

### – వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్

**నర్సంపేట,ఏప్రిల్6,ప్రజాజ్యోతి**

నర్సంపేట పట్టణంలోని 24వ వార్డులో ని 164 వ బూత్ అధ్యక్షులు చిలువేరు అన్వేష్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణంలోని 164వ బూత్ లో బీజేపీ 46వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా బిజెపి జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ..చిట్టచివరి పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగా ఆర్థిక, సాంస్కృతిక



జాతీయవాదమే సిద్ధాంతంగా సర్వస్పర్శి – సర్వవ్యాపిగా దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా, దేశహితం కోసం పనిచేస్తున్న ప్రతియొక్క కార్యకర్తకి, నాయకులకు మరియు మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్%డ% (ఆవిర్భావ దినోత్సవ నియోజకవర్గ కన్వీనర్ ) కట్ల రామచంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహారాములు,నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నర్సంపేట ఆవిర్భావ దినోత్సవ కన్వీనర్ కూనమల్ల పృథ్వీరాజ్, కో- కన్వీనర్లు సామల ప్రవీణ్ కుమార్,థౌటం నిశాంత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల రామ్ చందర్, గంగిడి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్,శీలం సత్యనారాయణ, మహిళా మోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు మార్త సంధ్యారాణి, కందగట్ల నాగరాజు పొనుగోటి రవీంద్ర చారి, వల్లాజీ నరేందర్, ఠాకూర్ శివాన్జల్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, తప్పెట్ల సతీష్, చేను నరేష్, సాయి, చిలుక కుమార్, ఎస్టి మోర్చా నాయకులు రాజేందర్, మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ లో చేరిన బిఆర్ఎస్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు..

**ఆత్మకూరు, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బీజేపీ లో చేరాడు. ఆదివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలో పలువురు బీజేపీ లో చేరారు. ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ నూతన నిర్మించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల రమేష్ బిజెపి పార్టీ పట్ల ఆకర్షితులై ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు సమక్షంలో మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, మాజీ అధ్యక్షులు బలవంతుల రాజు, ఇరుసడ్ల సదానందం, ప్రధాన కార్యదర్శి బయ్యు పైడి, మానగాని శంకర్, బయ్యు రాజు, పూజారి రవి, శివప్రసాద్, ప్రదీప్ రెడ్డి, ఊగ సాయి కృష్ణ వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాములోరి కళ్యాణం లో పాల్గొన్న హసన్ పర్తి కాంగ్రెస్ నాయకులు



**హసన్ పర్తి, ఏప్రిల్-06(ప్రజాజ్యోతి):** నక్కలపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న టిపిసిసి ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య,రావుల రాంబాబు,,బొడ్డు ప్రసాద్, మన్నె బాబురావు, బన్నప్రభాకర్, ఉసిల్ల నరసింహారావు, ఉసిల్ల మల్లయ్య,పాకనాటి రవి, ఉసిల్ల కుమార్,ఉసిల్ల రామచందర్, ఉసిల్ల సుధాకర్ ఉసిల్ల ప్రభాకర్, కిరణ్ మహేష్, ఐలయ్య, రావుల కర్ణాకర్, టి శివ, దుబాసి రాజబాబు,మన్నే సాంబయ్య తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## రమణీయం శ్రీ సీతారాముల కళ్యాణం



**టేకుమట్ల ఏప్రిల్ , 6(ప్రజాజ్యోతి):**
టేకుమట్ల మండలం లోని వివిధ గ్రామాలల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకల సందర్భంగ మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయ ఆవరణలో కళ్యాణ మంటపంలో ఆదివారం ఉదయం 10:30 గంటలకు పుష్యమి నక్షత్రం మిథున లగ్నంలో పచ్చని పందిల్లో వరుడు వైపు ఊరుగొండ సమ్మయ్య కుటుంబం నిలువగా వధువు వైపు మామిడి తిరుపతి కుటుంబం ఆలయ అర్చకులు దిడిమెల్ల లక్ష్మణ చార్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు గ్రామస్తులు,భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా రామనామ స్మరణంతో మార్మోగింది. సీతారాముల కళ్యాణ వేడుకను కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం హనుమాన్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా మరియు సాయంకాలం పుర విధుల్లో ఊరేగింపు కార్యక్రమం కోలాటలతో భక్తి పాటలతో వైభోపేతంగా జరిగింది

## శ్రీ సీతారాముల కల్యాణం, మహా అన్నదాన కార్యక్రమం

**-ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే నాగరాజు , బొంపెల్లి దేవేందర్ రావు**



**పర్వతగిరి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)**
పర్వతగిరి మండల పరిధిలోని ఏనుగల్లు గ్రామ శివారు మల్యా తండా గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు, వడ్లకొండ గ్రామంలో రంగనాయకుల గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో అంగరంగ వైభోగంగా నిర్వహిస్తున్న శ్రీ సీతారాములు కళ్యాణ మహోత్సవం లో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే ని సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే నాగరాజు ని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తిలకించిన అనంతరం ప్రధాన అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు ఎమ్మెల్యే నాగరాజు కి అందించారు. శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఏనుగల్లు (దనిమెట్టు గుట్ట)వద్ద శ్రీ బొంపెల్లి దేవేందర్ రావు తన స్వంత ఖర్చులతో మహా అన్నదాన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు , జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, టీపీసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ , కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు తొర్రి పద్మ, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్ , యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల ఉపాధ్యక్షులు దేవరాజ్ ,సురేందర్ , ఉడుతల కృష్ణ, మంద రాజు, మాసాని భాస్కర్ ,మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దశ దిన కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పర్వతగిరి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)**
పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామానికి చెందిన మాజీ ఏనుమాముల మార్కెట్ చైర్మెన్ తక్కలపల్లి నారాయణరావు మాతృ మూర్తి సుభద్ర దేవి దశదినకర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ దయాకర్ రావు హాజరై నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మెన్ యం మనోజ్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. 37

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు కు ప్రయత్నాలు

**-మేధావులను తయారు చేసి సమాజానికి అందించింది ఉన్నత పాఠశాల..**
**-మహిళా డిగ్రీ కళాశాలగా మార్చలనే ఆలోచన అధికారులు విరమించుకోవాలని**



**పర్వతగిరి, ఏప్రిల్ , 6(ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉన్నత మైన చరిత్ర ఉంది. ఎందరో మేధావులను తయారు చేసి సమాజానికి అందించింది. మాజీ డిప్యూటీ సి.ఎం, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు లను ఈ రాష్ట్రానికి మంత్రులుగా అందించింది. పోలీస్ ఆఫీసర్స్ జూలపెల్లి రామారావు, ముక్కెర భోజరాజు లతో పాటు వివిధ పదవులను పొందిన పలువురి మేధావులను, జాతీయ స్థాయి క్రీడాకారులను ఇలా ఎందరినో ఈ ప్రభుత్వ పాఠశాల తయారు చేసింది. తీర్చిదిద్దింది. ఒక విద్యా మాత్రమే మనకు ఉన్నత స్థానాన్ని కల్పిస్తుంది. కడియం చదివిన ఉన్నత విద్యా వల్లనే నాడు ఎన్టీఆర్ పిలిచిరాజకీయ అవకాశం కల్పించారు. ఆ విద్యే 125 అడుగుల అంబెడ్కర్ విగ్రహ నిర్మాణంలో భాగస్వామ్యం చేసింది. గ్రామాభివృద్ధి కమిటీ, ఇక్కడ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈ పాఠశాలకు తమవంతు చేయూత అందిస్తున్నారు. వారందరికీ అభినందనలు. ఇలాంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలను స్థాపించా లనే ఆలోచన అధికారులు విరమించు కోవాలని స్థానికులు, మండల ప్రజలు, పూర్వ విద్యార్థులు, మేధావులు, అభిమానులు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థుల కు నాణ్యమైన విద్య అందించాలనే ఆలోచన ఉంటే, ఇక్కడే 9వ, 10వ తరగతి చదివే విద్యార్థులకు హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలని కోరుతు న్నారు. అంతేగాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎత్తేయాలనే కుట్రను విరమించుకోవా లని, ఇందుకు మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఇతర మేధావి వర్గం చొరవ తీసుకోవాలని స్థానికులు, మండల ప్రజలు, పూర్వ విద్యార్థులు కోరుతున్నారు. సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం అభినందనీయం. కానీ ప్రస్తుతం ఉన్న పాఠశాల /కళాశాల ప్రాంగణంలోనే గతంలో కట్టిన బిల్డింగులపై రెండు, మూడు అంతస్తులు నిర్మాణం చేపట్టి అందులోనే ఏర్పాటు చేయాలని స్థానికులు మండల ప్రజలు సూచిసు_్తన్నారు. ఇలా అయితేనే అందులో చదివే మహిళలకు రక్షణ ఉంటుందని తెలుపుతున్నారు. ఇప్పటికే మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాల, సోషల్ వెల్ఫేర్ పాఠశాల/కళాశాల, ట్రైబల్ వెల్ఫేర్ ఉన్నత పాఠశాల, ఎస్సీ, బీసీ హాస్టళ్లు, ప్రైవేట్ పాఠశాలలు ఉండడం ద్వారా మండల కేంద్రంలోనే మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం సమంజసం కాదని, గ్రామంలో విశాలమైన ప్రభుత్వ భూమి ఉన్న స్థలాన్ని గుర్తించి మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని స్థానికులు, మండల ప్రజ లు, పూర్వ విద్యార్థులు, మేధావి వర్గం సూచిస్తున్నారు. మండల కేంద్ర ంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు విర మించు కోవాలని, లేనిచో పోరాటం తప్పదని, స్థానికులు, పూర్వ విద్యార్థు లు, మేధావులు, మండల ప్రజలు సంబ ంధిత అధికారులను హెచ్చరిస్తున్నారు.




# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం

**-అశేషమైన భక్తులు, గ్రామస్థులతో కన్నుల పండువగా రాములోరి కళ్యాణ మహోత్సవం**
**-ఆలయాలలో భక్తులకు అన్నదానం**

**భీమదేవరపల్లి ఏప్రిల్ , 6 (ప్రజాజ్యోతి):**
అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం మండలంలో ఆశేషమైన భక్తులు, గ్రామస్తులతో కన్నుల పండుగ రాములోరి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కొత్తకొండ ,మల్లారం, నూతనంగా ముస్తాపూర్ గ్రామంలో ,ముల్కనూర్, గట్ల నర్సింగాపూర్ ,వంగర ,కొప్పూరు గద్దల బండ తదితర గ్రామాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆయా గ్రామాల నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో గ్రామస్తుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహించగా ఆయా గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించారు. భక్తులు ఏర్పాటుచేసిన మహా అన్నదానం కార్యక్రమంలో భక్తులు హాజరై భోజనం చేశారు. మండలంలోని కొత్తకొండ గ్రామంలో వేద పండితులు గుడ్ల అంజయ్య శాస్త్రి, శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ శివాంజనేయ దేవాలయంలో కన్నుల పండువగా రాములోరి కల్యాణం నిర్వహించగా కళ్లారా చూసి తరించిన రామ భక్తులు. ఈ సందర్భంగా మంద శరత్ చంద్రారెడ్డి సురక్షిత దేవి దంపతులు ,కొత్తకొండ మాజీ ఎంపీటీసీ యాట పోలు రాజమణి శ్రీనివాస్ , కోతి అరుణ రవీందర్ ,సిద్ధమల్ల అంజలి అశోక్ దంపతులు హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఎర్రం శెట్టి ఉపేందర్ దంపతులు, అంచురి సదానందం దంపతులు,మాజీ



ఎంపిటిసి మాడిశెట్టి కుమారస్వామి దంపతులు, అనంతుల సత్యనారాయణ దంపతులు తదితరులు ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. కొత్త కొండ లో హైదరాబాద్కు చెందిన కట్ట రవీందర్ అరుణ ,కట్ట వెన్నెల వినోద్ కుమార్ స్వామివారికి వెండి కెరటాలు , అలంకరణ వస్తువులు బహూకరించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో వలభోజు రవీందర్ , మాజీ సర్పంచ్ దూడల ప్రమీల సంపత్ ,గాజుల సతీష్ ,కంకల సమ్మయ్య, కొంగో%శీ%డ సమ్మయ్య ,జోడు ముంతల వెంకటస్వామి , సిద్ధమల్ల వెంకటేష్, లక్ష్మణ్ నాయక్, తులసియా నాయక్, గుర్రాల భాస్కర్ రెడ్డి,రమేష్ , సిద్ధమల్ల రాజమౌళి, ,మంగ కుమార్ , కొక్కరకొండ రాజు,చింతరాజు, ఉప్పుల కుమారస్వామి, సూర్యం ,ఉప్పుల భద్రయ్య,పోడపర్తి రమేష్, బుర్ర సమ్మయ్య, రంజిత్, మాజీ ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ, దూడల ఎల్లగౌడు, నాగరాజు,బిజెపి మండల పార్టీ నాయకులు పృథ్వీరాజ్ గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, కంకల సదానందం, తదితర భక్తులు పాల్గొన్నారు. హాజరైన భక్తులకు జంపాల రాజేందర్, సంగీతంతో భక్తులను అలరించారు.. అదేవిధంగా నూతనంగా ముస్తాపూర్ గ్రామంలో గ్రామస్తులు నూతనంగా సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో హాజరైన భక్తులకు పెద్దిరెడ్డి గోపిరెడ్డి అన్నదానం నిర్వహించారు. మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో కావేరి సీడ్స్ అధినేత గుండవరం వనజ భాస్కరరావు ఆధ్వర్యంలో కన్నుల పండుగ గా సీతారామ కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావేరి సీడ్స్ ప్రొడక్షన్ మేనేజర్ పామెరా సుమన్ రావు, మాజీ ఎంపీపీ సంఘ సంపత్ యాదవ్,మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి చంద్రకళ తిరుపతిరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. మల్లారం గ్రామంలో వేద పండితులు రవి శర్మ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవం లో రాజశేఖర్ కళ్యాణం నిర్వహించగా, గోపగాని లింగయ్య అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గూడెల్లి రాజిరెడ్డి,చాడ సత్యనారాయణరెడ్డి, పోచంపల్లి రాజిరెడ్డి, గుండా తిరుపతి, సుభాష్ రెడ్డి, బర్రె రమణారెడ్డి పెద్ది శివకుమార్, పాత పెల్లి సంపత్, ఒద్దుల సంపత్, చింతరాజు ,ధర్మారెడ్డి గూడెల్లి ,తిరుపతిరెడ్డి, నరేష్ తదితరులు హాజరుకాగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.

# రాముల వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన శాలివాహనులు

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):** నగరంలోని 42 వ డివిజన్ రంగశాయిపేట పరిధిలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం సీతారాముల కల్యాణానికి శాలివాహనులు (కుమ్మరి) కులస్తులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. శాలివాహనులంతా ఏకమై సంఘం భవనంలో తలంబ్రాలు, కళ్యాణానికి జీలకర్ర బెల్లం కలిపి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు మరియు పూల మాలలు నెత్తిన పెట్టుకొని సంఘ సభ్యులంతా డోలు వాయిద్యా లతో ఊరేగింపుగా ఆలయానికి బయలుదేరారు. ఆలయంలో సీతారామ కళ్యాణ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణ చందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్దన్ సమక్షంలో వేద బ్రాహ్మణులకు ఇట్టి పూజా ద్రవ్యాలను అందజేశారు. ఈ సందర్భంగా శాలివాహన సంఘం అధ్యక్షుడు ఆవునూరి రవి, ఉపాధ్యక్షుడు ఆవునూరి కుమారస్వామి మాట్లాడుతూ రంగశాయిపేట గ్రామము, ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ శ్రీరామచంద్రునికి శాలివాహనుల తరుపున పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఆవునూరి లక్ష్మి, సుభద్ర, లింగమూర్తి, రమేష్, రాజు, దేవేందర్, మల్లేశం, బిక్షపతి, కృష్ణ, మోహన్, వంశీ, కుమారస్వామి, సారయ్య, సురేష్, చిరంజీవి, శ్రీనివాస్, వీరేశం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు జిల్లాలో ఘనంగా సీతారాముల వారి కళ్యాణం

**- పాపయ్యపల్లిలో అంగరంగ వైభవంగా కళ్యాణం**

**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఉన్న రామాలయాలతో పాటు హనుమాన్ దేవాలయాల్లో ఆదివారం సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాపయ్యపల్లి గ్రామంలోని గ్రామ వాస్తవ్యులు గ్రామ అభివృద్ధి ప్రదాతలు తూడి రవీందర్ రెడ్డి,తూడి సుఖేందర్ రెడ్డి,తూడి మహేందర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రమణీయం, కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణం అభిజిత్ లగ్న పుష్కరాంశమందు ఆదివారం 12 గంటలకు లోక పావని సీతమ్మ తల్లికి,అయోధ్య ప్రభువు శ్రీరామ చంద్రమూర్తికి బ్రాహ్మణోత్తములైన వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ,భక్తుల శ్రీరామ జయ జయ ధ్వనాల మధ్య శ్రీ సీతారాముల తిరుకళ్యాణ మహోత్సవాన్ని ముత్యాల తలంబ్రాలతో అంగరంగ వైభవంగా అర్చకులు పెళ్లి తంతు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు దేవాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులు కూర్చుని దేవతల కళ్యాణాన్ని కనులారా తిలకించేందుకు చలువ పందిళ్లు ఏర్పాట్లు చేశారు. అవనిలో వెలసిన ఆదర్శ పుణ్య దంపతుల కళ్యాణాన్ని భక్తులు కనులారా వీక్షించి భక్తి పారవశ్యంతో పులకించారు. కళ్యాణం అనంతరం భక్తులకు బెల్లం పానకం,వడపప్పు,పులిహోర,తీర్థప్రసాదాలతో పాటు తాగు నీరు స్వామి వారికి ఒడిబియ్యం సమర్పించారు. వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగరంగ వైభవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జై శ్రీరాం జై శ్రీరాం అంటూ శ్రీరామ చంద్రమూర్తికి పట్టాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖసంతో షాలతో ఆయురారోగ్యాలతో ఉండాలంటూ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులుపాల్గొన్నారు.



# ప్రసన్న ఆంజనేయ దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు



**చిట్యాల,ఏప్రిల్ , 6(ప్రజాజ్యోతి):** మండలంలోని పలు గ్రామాలలోని ఆలయాలలో శ్రీరామనవమి శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతలపల్లెలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలను భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణ వేడుకలను జరిపారు . రామనామంతో గ్రామస్తులు భారీగా తరలివచ్చి సీతారాముల కల్యాణ వేడుకలను ప్రత్యక్షంగా తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# 42వ డివిజన్ లో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని 42వ డివిజన్ రంగశాయిపేట రుద్రమ నగర్ రోడ్ నెంబర్ 4 లో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ వేడుకలను ఆదివారం డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ పార్టీ 211బూత్ అధ్యక్షులు క్యాతం రంజిత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పార్టీ ఖిలావరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపెల్లి అర్జున్ పాల్గొని బీజేపీ జెండా ఎగురవేసి కార్యకర్తలకు ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ భారతదేశ రక్షణకు, అభివృద్ధి కొరకు స్థాపించబడిందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనలో దేశం సుభిక్షంగా ఉందని పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్నారని అన్నారు. అనంతరం పండ్లు స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బక్కి రంజిత్, మోహనాచారి, చాపల నాగరాజు, బోయిని రాజు, ముత్తినేని విజయ్ చందర్, గాదె రాకేష్, తిరుపతి రెడ్డి, ఇమ్మడిశెట్టి కిషన్, మార్గం గోపి, గడ్డల కృష్ణ, ఆవునూరి రంజిత్, ఆకుతోట అజయ్, తోట కృష్ణ, సుతేజ్, సతీష్, అశోక్, రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మహాముత్తారం,ఏప్రిల్ , 6(ప్రజాజ్యోతి):** బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణచందర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. పార్టీ స్థాపించిన రోజు నుండి కార్యకర్తలుగా ఉన్న వారు జెండా ఆవిష్కరణ చేశారు. బీజేపీ కార్యకర్తలకు ప్రజా ప్రతినిధులకు నాయకులకు మరియు బీజేపీ పార్టీని ఆదరిస్తున్న ప్రజానీకానికి ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. రెండు ఎంపీ సీట్ల నుండి మొదలైన పార్టీ ప్రస్థానం ఈ రోజు 303 వరకు చేరుకుందని తెలిపారు. దానికి కారణం కార్యకర్తలు పార్టీ వ్యవస్థాపకులు ఇదే స్ఫూర్తితో తెలంగాణలో కూడా రాబోయే రోజుల్లో అధికారం ఛేజిక్కించుకునే విదంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ కోరారు. బీజేపీ మహిళ అధ్యక్షురాలు కవిత సీనియర్ నాయకులు పిల్లమరి సంపత్,అజ్మీరా నవీన్ నాయక్,కల్వచర్ల రాజు,సారయ్య బీజేపీ నాయకులు సిల్వరాజు ఉదయ్,నరేష్, కిరణ్,నాగేష్ రాజేష్ శ్రీకాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభావముగా పట్టాభి సీతారాముల కళ్యాణం

**- శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువులు నిర్వహించిన వేద పండితులు**

**- మంగళ హారతులతో తరలివచ్చిన మహిళలు**

**- కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర**



**గణపురంఏప్రిల్ , 6(ప్రజాజ్యోతి):** గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నేత్రపర్వంగా శ్రీ పట్టాభి సీతారామ కళ్యాణం నిర్వహించారు. వేద పండితులు గోవర్ధన దుర్వాస ఆచార్యులు, శ్రీనివాసచార్యులు, గీతా భవన్ అరుణ్ లు శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువులు నిర్వహించగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవంలో ఆలయ ధర్మకర్తలు జంగిలి శ్రీనివాస రావు సుమరాణి దంపతులు ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపెల్లి గోవర్ధన్ గౌడ్ లలిత దంపతులు కూర్చున్నారు. పట్టాభి సీతారామ కళ్యాణానికి పెద్ద సంఖ్యలో మహిళలు మంగళహారతులతో తరలివచ్చి స్వామివారికి కళ్యాణ తలంబ్రాలు సమర్పించారు. ఆలయకమిటీ, శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు.

# బుద్ధారం దేవాలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

**- కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు**



**గణపురం,ఏప్రిల్ , 6(ప్రజాజ్యోతి):** మండలంలోని బుద్ధారం గ్రామంలో కొలువైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామ లింగేశ్వర స్వామి దేవాలయం లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు పాల్గొని కళ్యాణ క్రతువులు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ వేడుకలను వేద పండితులు శేషం శేషాచార్యులు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో గ్రామస్థులు తరలివచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బి.ఆర్.ఎస్ లోకి భారీగా చేరికలు



**రాయపర్తి,ఏప్రిల్ , 6(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం బి. ఆర్. ఎస్ పార్టీ లో భారీగా చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జయరాం తండా (సన్నూర్)గ్రామంలోకాంగ్రెస్ పార్టీ కి చెందిన సుమారు 200 మంది పార్టీ కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనను వ్యతిరేకించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బి. ఆర్. ఎస్ పార్టీకి మద్దతు ఇస్తాం అని ప్రకటించి, బి. ఆర్ . ఎస్ పార్టీ లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎస్ ఆర్ . ఆర్. ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. రాయపర్తి మండల మాజీ ఎం. పీ. పీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్. ఆర్ . ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి రాయపర్తి మాజీ ఎంం టీసీ ఐత రామ్ చందర్, చందు రామ్,ఎస్. అర్. అర్. ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, చిల్వేర్ సాయి గౌడ్, కోలా సంపత్, ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, జలగం రవి, ఐత జంపి, పిరని రాజు, గుండె రాకేష్ పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకాన్ని అవకతవకలు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలి

**- ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రనాయక్**



**డోర్నకల్,ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని ఏలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. ఆదివారం డోర్నకల్ పట్టణంలో 12వార్డులోని రామచంద్రనాయక్ సన్నబియాని ప్రారంభం చేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 30 (ఉగాది రోజున) ప్రారంభించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో మొత్తం 90 లక్షల రేషన్ కార్డుదారులు ఉన్నారని, వాటి ద్వారా 2 కోట్ల 81లక్షల 50 వేల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా, ప్రతి నిరుపేదకు కడుపునిండా నాణ్యమైన సన్న బియ్యం బువ్వను అందించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు. ఈ పథకం పక్కదారి పట్టకుండా, ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతి ఒక్క లబ్ధిదారులు ఈ సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని (335) రేషన్ దుకాణాల ద్వారా (1,61,264) అన్ని రేషన్ కార్డుల లబ్ధిదారులకు (3,151) మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్, టౌన్ అధ్యక్షుడు కాల సుమేర్ చంద్ జైన్, పట్టణ ఉపాధ్యక్షుడు యల్లవుల హరికృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాద శ్రీనివాస్, శ్రీలం శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా, దాసరి రామకృష్ణ, మామిడి నాగరాజు, ఫరీద్, రెడ్డబోయిన శంకర్, కొత్త యాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# బయ్యారంలో కన్నుల పండుగగా సీతారాముల కల్యాణం



**బయ్యారం,ఏప్రిల్ , 6 (ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో సీతారాముల కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. వందల మంది భక్తుల రామ నామ స్మరణతో బయ్యారం మార్మోగింది. భక్తి పారవశ్యంతో పులకించి పోయింది. సాక్షాత్తు విష్ణు స్వరూపుడైన త్రేతా యుగ పురుషుడు రాముడి కల్యాణం సీతా మాతతో బయ్యారం వేదికగా ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కల్యాణ మహోత్సవానికి మండల నలు మూలాల నుంచి భక్తులు తరలి వచ్చారు. ఉదయం 9 గంటల నుంచి కల్యాణ క్రతువు ప్రారంభం కాగా 10 గంటల సమయానికి సీతారామ చంద్రుల ఉత్సవ విగ్రహాలను కల్యాణ మండపానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు.
వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా సాగింది. కల్యాణానికి మూడు నెలల ముందే గోటితో ఒలిచిన తలంబ్రాలను ఆలయ కమిటీ వారు సిద్ధం చేశారు. సీతారాముల కల్యాణ సుముహూర్తమైన 12.02 నిమిషాలకు వేద పండితులు సుదర్శనాచార్యులు వేద మంత్రాల నడుమ జీలకర్ర బెల్లం అద్దారు. అనంతరం మాంగళ్యధారణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. భక్తుల రామ నామ స్మరణ నడుమ సీతారాముల కల్యాణ ఘట్టం 12.40 నిమిషాలకు వైభవంగా ముగిసింది. మండు వేసవిలో సైతం ఆ జగదభిరాముని కల్యాణాన్ని తిలకించేందుకు జనం కిక్కిరిశారు.
అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**- రంగశాయిపేట రామాలయంలో ఘనంగా స్వామివారి తిరుకళ్యాణం**
**- ముఖ్య అతిథులుగా హాజరైన నగర మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మరియు పలువురు కార్పొరేటర్లు**

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల చారిత్రక ప్రసిద్ధిగాంచిన రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్ళు, కూలర్లు, తాగునీరు వంటి అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం సాంప్రదాయబద్ధంగా ఎదురుకోళ్ల కార్యక్రమం నిర్వహించి ముహూర్తం ప్రకారం సరిగ్గా మ. 12 గం. 58ని. లకు కళ్యాణం జరిపించారు. ఆలయ అర్చకులు తిరుమల శ్రీధరచార్యులు, వేద బ్రాహ్మణులు వెలిదే నరసింహమూర్తి, ప్రభాకర్ శాస్త్రి, భార్గవ శర్మ, ప్రదీప్ శాస్త్రి చేతుల మీదుగా కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు పాల్గొని



ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని భద్రాచలం తరువాత అంతటి స్థాయిలో ఉత్సవాలు ఇక్కడ జరుపుతారని బండ్లు తిరగడం, ధ్వజారోహణం, చిన్న రథం, పెద్ద రధాలు తిరగడం ఇక్కడ ప్రత్యేకత అని అన్నారు. ఉత్సవాలకు స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మరియు దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు కార్పొరేషన్ ద్వారా విద్యుత్ దీపాలంకరణ పాటు సౌండ్ సిస్టంలను ఏర్పాటు చేశామని తెలిపారు. తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కళ్యాణ మహోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణం అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాలలో 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, మహిళా నాయకురాలు మంతెన సునీత, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పులిగిల్ల వెంకటరామ నరసింహశాస్త్రి, స్థల దాత ధర్మకర్త వద్దిరాజు శ్యామ్ సుందర్ రావు, ఆలయ ఈవో వెంకట్రావు లతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు బొలుగొడ్డు అనిల్, పాలకుర్తి సుమన్, సోమ మనోహర్, వడ్డే శిరీష్, ఆవునూరి కుమారస్వామి, వలుపదాసు కృష్ణ, కోడిపాక రమాదేవి తదితరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేత్ర పర్వంగా శ్రీ సీతారాముల కళ్యాణం...



**గణపురంఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):**
గణపురం మండలం ధర్మరావుపేట శివాలయం ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకల సందర్భంగ శివాలయం కళ్యాణ మంటపంలో ఆదివారం ఉదయం 10:30 గంటలకు పుష్యమి నక్షత్రం మిథున లగ్నంలో పచ్చని పందిల్లో వరుడు వైపు ఆకుల సుభాష్ కుటుంబం నిలువగా వధువు కుటుంబంగా కన్న రాజన్న కుటుంబం ప్రతి సంవత్సరం అనవయితీగా వస్తుంది శివాలయం ఆలయ అర్చకులు లంక రాజేశ్వరరావు శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు గ్రామస్తులు, , వివిధ గ్రామాల నుంచి,భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా రామనామ స్మరణంతో మార్మోగింది. సీతారాముల కళ్యాణ వేడుకను కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. ఈ కార్యక్రమం శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా మరియు సాయంకాలం పుర విధుల్లో ఊరేగింపు కార్యక్రమం కోలాటలతో భక్తి పాటలతో వైభోపేతంగా జరిగింది.

## శ్రీరామనవమి సందర్భంగా పట్టాభిరామాలయంలో మహా అన్నదానం



**గణపురం ఏప్రిల్ , 6(ప్రజాజ్యోతి):**
శ్రీరామనవమిని పర్వదినాన్ని పురస్కరించుకుని గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆదివారం గణపురం వాస్తవ్యులుపింగిలి రమేష్ రెడ్డి సూర్యమ్మ,ల కుమారుడు,కోడలు పింగిలి సాధన రెడ్డి, దీప్తి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడు శ్రీరామనవమిని పురస్కరించుకొని పింగిలి కుటుంబ సభ్యులు మహా అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. శ్రీరామనవమి సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు కళ్యాణ మహోత్సవం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం

**వెంకటాపురం,ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న పార్టీ దిమ్మ వద్ద సీనియర్ నాయకులు సంక వేమ సుందర్,జిల్లా కార్యదర్శి అట్లూరి రఘురాం చేతుల మీదుగా పతాకావిష్కరణ చేయడం జరిగింది. మాజీ ప్రధానమంత్రి దివంగత నేత అటల్ బిహారీ వాజ్ పేయి హయాం నుండి నేటి వరకు వెంకటాపురం మండలంలో బిజెపి పార్టీకి సీనియర్ కార్యకర్తగా ఉన్న సంక వేమ సుందర్ ను నాయ కులు,కార్యకర్తలు పట్టు శాలువాతో ఘనంగా సన్మానించారు. మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్,మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్,సీనియర్ నాయకులు మోదాల సంతోష్ కుమార్,బీజేవైఎం అధ్యక్షుడు



నోముల శ్రీ కిషన్,ఉపాధ్యక్షుడు చిట్టెం ఈశ్వరరావు,బూత్ అధ్యక్షుడు తాడేటి జయరాం,కిసాన్ మోర్చా అధ్యక్షుడు తోట సతీష్,కుంజ నరేందర్,చిట్టెం మురళి,కోగిల శీను,మట్టి రమేష్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

# ఘనంగా సంగెం మండలంలో "రాములోరి కళ్యాణం"

**-శ్రీ రాముని ఆశీస్సులు ప్రజలందరి పై ఎల్లప్పుడు ఉండాలి**
**-బీజేపీ పార్టీ పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కలిప్రసాద్ రావు**

**సంగెం,ఏప్రిల్06(ప్రజాజ్యోతి):**
మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో రామాలయం, హనుమాన్ దేవాలయాలలో ఆదివారం రోజున సీతారాముల వారి కళ్యాణం ఆయా గ్రామాల నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రమనీయం,కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణం అభిజిత్ లగ్న పుష్కరాంశం యందు ఆదివారం 12 గంటలకు లోకపావని సీతమ్మ తల్లికి అయోధ్య ప్రభువు శ్రీరామచంద్రమూర్తికి బ్రహ్మోత్సవములైన వేద పండితుల మంత్రోచ్చారణ భక్తుల శ్రీరామ జయ జయ రామ ధ్వనాల మధ్య శ్రీ సీతారాముల తిరు కళ్యాణ మహోత్సవాన్ని ముత్యాల తలంబ్రాలతో అంగరంగ వైభవంగా అర్చకులు పెళ్లి తంతు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు దేవాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులు కూర్చుని దేవతల



కళ్యాణాన్ని కనులార చూసెందుకు చలవ పందిళ్లు ఏర్పాటు చేశారు. కళ్యాణం అనంతరం భక్తులకు బెల్లం పానకం పప్పు పులిహోర తీర్థప్రసాదాలతో పాటు తాగునీరు స్వామివారికి శివసత్తులు ఒడిబియ్యం సమర్పించారు. అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. సాయంత్రం పూట అంగరంగ వైభవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ శ్రీరామచంద్రమూర్తికి పట్టాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా గొల్లపల్లి, మొండ్రాయి,నల్లబెల్లి,తిగా రాజుపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన శ్రీ రామనవమి వేడుకల్లో బీజేపీ పార్టీ పరకాల నియోజకవర్గ కాన్టెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళి ప్రసాద్ రావు పాల్గొని రాములోరి కల్యాణన్నీ తిలకించారు. నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కాళిప్రసాద్ రావు మాట్లాడుతూ.. శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు తో అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలంటూ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం...రమణీయం..రాములోరి కళ్యాణం

**- తెలంగాణ కాలనీలో ఘనంగా సీతారాముల కళ్యాణం**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):**
నగరంలోని 42వ డివిజన్ తెలంగాణ కాలనీలో ఆదివారం శ్రీరామనవమి పర్వదినాన శ్రీ సీతా రాముల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీ వాసుల ఆధ్వర్యంలో అర్చకులు సప్తగిరి చేతుల మీదుగా మంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయబద్ధంగా స్వామివారి కళ్యాణం జరిపించారు. జైశ్రీరామ్.. జై జై శ్రీరామ్.. అంటూ భక్తులు చేసిన నినాదాలతో కళ్యాణ మండపం శ్రీ రామనామ భజనలతో మారు మోగింది. అనంతరం మహా అన్న ప్రసాదం పంపిణీ వితరణ కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం భక్తులు తన్మయత్వంతో నృత్యం చేస్తూ, బాణసంచా వెలుగుల్లో స్వామివారి విగ్రహాలను ఊరేగింపుగా శోభాయాత్రను నిర్వహించారు. కాలని అధ్యక్షుడు పెద్ది ఎల్లయ్య రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి శ్రీనాథ్ విజయ దంపతులు మండపంలో కళ్యాణం జరిపించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కొండాపురంసీతారామచంద్రస్వామి ఆలయంలోఎస్.అర్.అర్. ప్రత్యేక పూజలు



**రాయపర్తి,ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండాపురం గ్రామంలోస్థానిక నాయకుల వినతి మేరకు శ్రీ రామనవమి సందర్భంగాశ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసి, ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన ఎస్ .ఆర్ .ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు. పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్ ఫౌండేషన్ ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు మదన్ మోహన్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, కోలా సంపత్, కిరణ్స్థానిక నాయకులు అయిన తెరల యాకయ్య, ఎద్దు రమేష్, కొండా యాకయ్య, రాజు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయం దేవాలయం లో సీతారాముల కళ్యాణం



**నర్సంపేట,ఏప్రిల్06(ప్రజాజ్యోతి):**
స్థానిక నర్సంపేట పట్టణం యందు శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు ఈరోజు శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం వేడుక నిర్వహించగా వేద పండితులు నిశాంత్ శర్మ సీతారాముల కల్యాణ వేడుక భక్తులకు వినసొంపుగా వివరిస్తూ కళ్యాణం జరిపించారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు. శింగిరికొండ మాధవ శంకర్ గుప్త రజిని, బొద్దుల దివాకర్ త్రివేణి చింతల కమలాకర్ రెడ్డి కందికొండ తిరుపతి అప్పల కుమారస్వామి దొడ్డ రవీందర్ గుప్తా, దేవునూరి అంజయ్య గుప్తా శ్రీరామ్ ఈశ్వరయ్య భూపతి లక్ష్మీనారాయణ వజినేపల్లి వెంకటేశ్వర్లు శారద ఇరుకుల్లా వీర లింగం పిన్న రామనాథం సింగరకొండ వేణుగోపాల్ అనంతుల రామనారాయణ పాలకుర్తి శ్రీనివాస్ వజినేపేల్లి శ్రీనివాస్ దొడ్డ వేణు మల్లెల రాజు కార్తీక్ కిరణ్ ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ఆలయ గుమస్తా దేశి రాము భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయస్థాయికి ఎదిగిన క్రీడాకారిణి కావేరికి 25 వేల ఆర్థిక సహాయం

**- పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరాజేందర్ రెడ్డి**



**రాయపర్తి, ఏప్రిల్ 6 ,ప్రజా జ్యోతి**
ప్రతిభకు పేదరికం అడ్డుకారాదు. వాలీబాల్ క్రీడలలో జాతీయ స్థాయికి ఎదిగిన కావేరి. విద్యార్థులు ఎంచుకున్న రంగాలలో ప్రతిభ చూపాలి. పాలకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం రాయపర్తి మండలం,పణ్య నాయక్ తండా గ్రామానికి చెందిన ఆంబోతు యాకుబ్ కుమార్తె ఆంబోతు కావేరి,వాలీబాల్ క్రీడలో జాతీయ స్థాయి వరకు చేరిన క్రీడాకారీనికి రూపాయలు 25 వేల ఆర్థిక సహాయం అందించి,అభినందించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి. జాతీయస్థాయిలో ప్రతిభ చూపిన క్రీడకారిని ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు,ప్రతిభకు పేదరికం అడ్డు కాదని, విద్యార్థులకు సేవ చేయడంలోనే అసలైన సంతోషం ఉందని తెలిపారు,చిన్నారి కావేరిని ఆదర్శవంతంగా తీసుకొని విద్యార్థులు వారు ఎంచుకున్న రంగాలలో ప్రతిభ చూపాలని అన్నారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి వెంటతొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నా యక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి,మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మ య్య, మండల ప్రధాన కార్యదర్శి మందపురి మహేందర్,నాయకులు కాజామియా,ఓరుగంటి వెంకన్న,కిషన్ నాయక్,దేదావత్ రామ నాయక్,యాకుబ్, గోపాల్ జైశ్రీరామ్,రమేష్, పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు చేసిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి






**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద శ్రీరాముని కళ్యాణానికి వచ్చే భక్తుల కోసం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా వచ్చి రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించరు. ఆయన వెంట దేవస్థానం అర్చకులు తిరునగిరి నవీన్ కుమార్, ఆలయ సిబ్బంది, చింతల వెంకటేశ్వర్లు, అవినాష్, చింతకింది రాజు, చేకూర్తి సందీప్ పాల్గొన్నారు.

## పశుపతినాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం

**-నిర్వహించిన ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి**



**ఎల్కతుర్తి ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి)**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారామచంద్రస్వామి కళ్యాణ కార్యక్రమం పశుపతినాథ్ స్వామి ఆలయంలోఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో ఆదివారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించామని ఆలయ అర్చకులు శ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ. అమ్మవారి తరుపున సోమ అనూష సతీష్ దంపతులు స్వామివారి తరఫున గొంగళ్ళ స్వరూప శివకుమార్ దంపతులు కళ్యాణం నిర్వహించి భక్తులు అందరూ తీర్థ ప్రసాదములు స్వీకరించారాని ఆలయ అర్చకులు తెలియజేశారు. శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్ర నామ తత్తుల్యం రామ నామ వరాననే"అందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు"శ్రీరాముడు అందరి పైన చల్లని దీవెనలు చూపించి తెలంగాణలో ఈరోజు సుఖ సంతోషాలతో అంగరంగ వైభవంగా జరుపుకోవాలని రామరాజ్యం లాగా ఆనాడు రాముడు ప్రజా సమస్యల పరిష్కారం చేస్తూ పరిపాలన చేశాడో అలాంటి పరిపాలన చేసే విధంగా ఆశీర్వచనం ఇచ్చి శక్తిని కృపను ఇవ్వాలని ఆ భగవంతున్ని కోరారు. శివాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ గంజి భవనారుషి, రామారావు, రవీందర్రావు, అనంత రాములు, కృష్ణారావు, వెంకటేశ్వర్లు, రమేష్, సుదర్శన్, స్వామి భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి)**

మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించిరు. ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి నేటితో 45 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, 2 ఎంపీ సిట్ల తో మొదలయినా బీజేపీ నేడు దేశం లో వరుసగా 3 వ సారి అధికారం లో ఉందని, అలాగే ప్రపంచ దేశాలు అన్ని ఈ రోజు భారతదేశం వైపు చూస్తున్నాయని దానికి కారణం మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల శ్రీధర్, బీజేపీ నాయకులు కన్నెబోయిన ఐలయ్యా, ఆడుప లక్ష్మీనారాయణ, సాగర్ల రవీందర్, పూర్ణచేందర్, నాగుల సాయి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కీర్తి నగర్ లో ఘనంగా సీతారాముల కళ్యాణం



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి):**

నగరంలోని కీర్తి నగర్ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కల్యాణానికి అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. స్థానికులు ఏదులాపురం సురేందర్ దంపతులు స్వామివారి కళ్యాణ విగ్రహాలను చేతబూని కళ్యాణ మండపానికి తీసుకుని వచ్చారు. అనంతరం పురోహితులు సాంప్రదాయబద్ధంగా కళ్యాణం జరిపించారు. తదుపరి మహా అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కీర్తి నగర్ కాలనీ భక్తులు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో బిజెపి 46వ వ్యవస్థాపక దినోత్సవం

**- బిజెపి పార్టీ జెండాను ఎగురవేసిన కొల్లూరి యోగానంద్**

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):**

భారతీయ జనతా పార్టీ 46వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆదివారం నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేట నెహ్రూ బొమ్మ్రాయి కూడలి వద్ద బిజెపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగుర వేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ బిజెపి రాష్ట్ర నాయకులు కొల్లూరి యోగా నంద్ హాజరై పార్టీ జెండాను ఎగుర వేశారు. యోగానంద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధే ధ్యేయంగా స్థాపితమై, ప్రజా సంక్షేమం, దేశ నిర్మాణం కోసం కోట్లాది కార్యకర్తల నమ్మకంతో ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం ప్రపంచం లోనే అభివృద్ధి చెందిన దేశాలలో ఒకటిగా నిలిచిందని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడుతున్న బీజేపీ నాయకులకు, కార్యకర్తలందరికీ బిజెపి వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల సారంగపాణి, శేర్ల అనిల్ కుమార్, దూడె పరమేష్, మంద బాబురావు, గుండు రాజు, కొంగొండి శ్రీను, దుబ్యాల అశోక్, ఆవునూరి వంశీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# 16వ డివిజన్ లో ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు..!

**-బీజేపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సేవలు అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంది**

**-16వ డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న-రాంప్రసాద్**



**సంగెం/గీసుగొండ,ఏప్రిల్06(ప్రజాజ్యోతి):**

బీజేపీ ప్రభుత్వం ఎల్లవేళలా దేశ ప్రజల అభివృద్ధికి బాటలు వేస్తుందని,అలాగే ప్రజల అవసరాలను తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించడానికి భవిష్యత్ తరాలు బాటలు వేస్తుందని,బీజేపీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సేవలు అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉందని 16వ డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న-రాంప్రసాద్ అన్నారు.ఆదివారం రోజున గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అధ్యక్షురాలు ప్రసన్న బీజేపీ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్రకౌన్సిల్ సభ్యులు గట్టికొప్పుల రాంబాబు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టికొప్పుల రాంబాబు మాట్లాడుతూ.. జనసంగ్ నుంచి1980,ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ,దిన్ దయాల్ ఉపాధ్యాయ,అటల్ బిహారి వాజ్‌పేయి,అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు.అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ,ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ రేషన్ షాపుల ద్వారా గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకంలో భాగంగా ప్రతి ఒక్కరికి ఐదు కిలోలు ఉచిత రేషన్ బియ్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం కార్యకర్తలకు నాయకులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గోదాసి అశ్విని కుమార్,బీజేపీ సీనియర్ నాయకులు అరే కుమారస్వామి,సుంకరి రాజు,డివిజన్ ప్రధాన కార్యదర్శి శంకతల శ్రీనివాస్,శక్తి కేంద్ర ఇంచార్జి బైకని వెంకటేష్,డివిజన్ సీనియర్ నాయకులు బొమ్మగాని దిలీప్ కుమార్,భూత్ అధ్యక్షులు పొలాబోయిన నవీన్ కుమార్,లింగమూర్తి,పర్శ నాగరాజు,తోగారు రాజ్ కుమార్,బీజేపీ నాయకులు గట్టికొప్పుల వీరేశం తదితరులు పాల్గొన్నారు

# రమణీయం,కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణం



**వెంకటాపురం,ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలవద్ద గల శ్రీరామ కళ్యాణ మండపంలో,అలాగే బెస్తగూడెం గ్రామంలోని రామాలయంలో,మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో చైత్రశుద్ధ నవమి పర్వదినాన అభిజిత్ లగ్న పుష్కరాంశమందు ఆదివారం12 గంటలకు లోక పావని సీతమ్మ తల్లికి,అయోధ్య ప్రభూవు శ్రీరామచంద్రమూర్తికి బ్రాహ్మణోత్తములైన వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ,భక్తుల శ్రీరామ జయ జయ ధ్వనాల మధ్య శ్రీ సీతారాముల తిరు కళ్యాణ మహోత్సవాన్ని ముత్యాల తలంబ్రాలతో అంగరంగ వైభవంగా అర్చకులు పెళ్లి తంతు నిర్వహించారు.ఆలయ నిర్వాహకులు దేవాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.భక్తులు కూర్చుని దేవతల కళ్యాణాన్ని కనులారా తిలకించేందుకు చలువ పందిళ్లు ఏర్పాట్లు చేశారు.మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు,పట్టణ పుర ప్రముఖులతో రామ మందిరాలు కిటకిటలాడాయి.అవనిలో వెలసిన ఆదర్శ పుణ్య దంపతుల కళ్యాణాన్ని భక్తులు కనులారా వీక్షించి భక్తి పరవశంతో పులకించారు.కళ్యాణం అనంతరం భక్తులకు బెల్లం పానకం,వడపప్పు,పులిహోర,తీర్థప్రసాదాలతో పాటు తాగునీరు,భోజన వసతి కల్పించారు.

## విశ్వనాథ కాలనీలో వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణం



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి):**

నగరంలోని 41వ డివిజన్ శంభునిపేట విశ్వనాథ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ చైర్మన్ కర్నె రవీందర్ ఆధ్వర్యంలో ప్రధాన పూజారి జాగర్లపూడి కోటయ్య శర్మ చేతులమీదుగా కళ్యాణం జరిపించారు. ఏంఆర్ఓ తోట రవీందర్, సుంకరి వెంకట రమణ దంపతులు కళ్యాణం జరిపించారు. ఆలయంలో స్వామివారికి ఊరేగింపు కొరకు షావ పల్లకిని కాలనికీ చెందిన నామోజు కనకాచారి బహుకరించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కార్పొరేటర్లు పోశాల పద్మ స్వామి, మరుపల్ల రవి పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం అన్నప్రసాద పంపిణీ వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన భారతీయ జనతా పార్టీ జెండా గద్దె వద్ద బూత్ అధ్యక్షులు అల్లె మహేందర్ అధ్యక్షతన బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పెంచికలపేట గ్రామంలో బిజెపి జెండాను ఎగరవేసి పగడాల కాళీ ప్రసాద్ రావు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిట్టచివరి పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగా ఆర్థిక, సాంస్కృతిక జాతీయవాదమే సిద్ధాంతంగా సర్వస్పర్శి - సర్వవ్యాపిగా దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా, దేశహితం కోసం పనిచేస్తున్న ప్రతి యొక్క కార్యకర్తకి, నాయకులకు మరి యు మద్దతుదారులకు భారతీయ జన తా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో కటాక్షపూర్, ఆత్మకూరు, గూడెప్పాడ్, కొత్తగట్టు, చౌల్లపల్లి, పెద్దాపురం, అక్కంపేట, నాగయ్య పల్లి గ్రామాలలో బీజేపీ జెండా ఆవిష్కరణ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టువేణు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, ఆర్టిఐ కన్వీనర్ శ్రవణ్ కుమార్, బలవంతుల రాజు, ఇర్సడ్ల సదానందం, బయ్య పైడి, రవ్వ శివప్రసాద్, పూజారి రవీందర్, భయ్యా రమరాజు, మానగాని శంకర్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఊగ సాయికృష్ణ, సర్దార్, వాడికారి రాజు, బూర దశరథం, యాద కుమార్, వేముల సురేష్, పెండ్లి సుమన్, పోగుల యాదగిరి, కందకట్ల రమేష్, బొల్లికొండ వెంకటేశ్వర్లు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, ఏప్రిల్-06(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామం లోని శ్రీ సాకేత రామాలయం నందు అంగరంగ వైభోగంగా నిర్వహించిన శ్రీ సీతారాములు కళ్యాణ మహోత్స వం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు. తొలుత ఎమ్మెల్యే ను గ్రామస్తులు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. కష్టసుఖాలను సమదృష్టితో చూడగలిగే స్థితప్రజ్ఞత, కర్తవ్య పాలన, ధర్మనిరతి మూర్తీభవించిన శ్రీరాముని చల్లని దీవెనలు రాష్ట్ర మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల మీద ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. టీపీసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, సీనియర్ నాయకులు కమ్మగొని ప్రభాకర్ గౌడ్, పోలపల్లి బుచ్చిరెడ్డి, ఆలయ చైర్మన్ పొలం అనిల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన - సింగిలాల్, డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, పిఎసిఎస్ చైర్మన్ మెరుగు రాజేష్, డివిజన్, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు...

# కమనీయం.. రమనీయం... రాములోరి కళ్యాణం



**-ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్**

**డోర్నకల్,ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)** డోర్నకల్ మండల పరిధిలోని పెరుమండ్ల సంకీస గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో అంగరంగ వైభోగంగా నిర్వహిస్తున్న శ్రీ సీతారాములు కళ్యాణ మహోత్సవం లో ముఖ్య అతిథిగా డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ సతీమణితో పాటుగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే ని సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్ ని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తిలకించారు. తిలకించారు ప్రధానమంత్రి ప్రధాన అర్చకులు మేడూరి శ్రీనివాస చారి మాట్లాడుతూ భారతీయుల ఆధ్యాత్మిక జీవన విధానాన్ని ప్రభావితం చేసిన సీతారాములు, ప్రతి ఊరులోను... ప్రతి ఒక్కరి హృదయంలోను చెరగని స్థానాన్ని సంపాదించు కున్నారు. అలా వారు కొలువుదీరిన విశిష్టమైన క్షేత్రాల్లో 'పెరుమాళ్ల సంకీస' ఒకటి. వరంగల్ జిల్లా డోర్నకల్ మండలంలో ఈ ఆలయం దర్శనమిస్తు ంది. సాధారణంగా గర్భాలయా లలో సీతారాములు ... లక్ష్మణ హనుమంతులు మాత్రమే దర్శన మిస్తుం టారు. కానీ ఇక్కడి గర్భాలయంలో సీతారాములు ... లక్ష్మణ భరత శత్రుఘ్నులు కొలువుదీరి వుండటం విశేషం. గర్భాలయం ఎదురుగా హనుమంతుడు దర్శనమిస్తుంటాడు. పూర్వం ఇక్కడ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాలని గ్రామ పెద్దలు అందుకు తగిన ఏర్పాట్లను చేశారు. అయితే మూలవిరాట్టుని మలచడానికి శిల్పులు ప్రయత్నించిన ప్రతిసారి శ్రీ రాముడి రూపమే ఆవిష్కృతమైందట. దాంతో అది స్వామివారి మహిమగా భావించి ఆయన విగ్రహాన్నే ప్రతిష్ఠించారు. శతాబ్దాల చరిత్ర గల ఇక్కడి ఆలయ వైభవానికి రాజగోపురం అద్దం పడుతూ వుంటుంది. విశాలమైన ప్రాంగణం ... ఓ వైపున నైవేద్యాలను తయారుచేసే 'తిరువంటపడి' ... మరో వైపున కళ్యాణోత్సవం జరిపే మంటపం కనిపిస్తాయి. అక్కడి నుంచి లోపలికి వెళితే వేణుగోపాలస్వామి మందిరం ... ఆండాళ్ మందిరం ... ఆళ్వారుల మందిరం దర్శనమిస్తాయి. ఆ పక్కనే గల అద్దాల మంటపంలో, ఉత్సవాల సమయంలో స్వామివారికి పవళింపు సేవను నిర్వహిస్తుంటారు. ఇక్కడి శ్రీ రాముడు సౌందర్య మూర్తి ... ఈ అందం అటు మూలమూర్తి లోనుఇటు ఉత్సవ మూర్తిలోను తొణికిసలాడుతు ఒడటం విశేషం. ఈ కారణంగానే ''వైభవంలో భద్రాద్రి రాముడు... చక్కదనంలో సంకీస రాముడు'' అని భక్తులు చెప్పుకుంటూ వుంటారు. భద్రాచలంలో మాదిరిగానే ఇక్కడ శ్రీ రామనవమి ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు ఘనంగా జరుగుతాయి. ఈ గ్రామంలో పుట్టి పెరిగిన వారు ఎక్కడ వున్నా ఈ ఊరుకి చేరుకొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకిస్తుంటారు. అంతగా ఇక్కడి రాముడు స్థానికుల హృదయాలతో పెనవేసుకుపోయాడు. ఒకసారి చూసినంతనే మనసుపై మరువలేని ముద్ర వేసే సంకీస రాముడిని చూసి తీరవలసిందే ... ఆయన అనుగ్రహంతో జీవితాన్ని చరితార్థం చేసుకోవలసిందే. కమనీయం రమణీయం రాములోరి కళ్యాణం ఈ కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, కాలం రవీందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు గండు బాబు, అ-ర్చకులు మేడూరి రవి, మేడూరి పార్థసారథి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసం శేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,తాళ్లూరి హనుమ, ఆంగోత్ వెంకన్న, మాజీ సర్పంచ్ ఆంగోత్ సరోజ, శెట్టి కరుణాకర్, దోమల కిరణ్, ఆంగోత్ సురేష్, డైరెక్టర్ అనుభూతి వెంకన్న కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన మసురం రవిందర్



**కొడకండ్ల జనగామ ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని పద్మాశాలి సంఘం అధ్యక్షుడి ఎన్నిక కోసం సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికలు నిర్వహించగా, హెూరాహెూరి జరిగిన ఈఎన్నికలో పసునూరి నవీన్ పై మసురం రవిందర్ ఘనవిజయం సాధించారు. విజయం సాధించిన మసురం రవీందర్ మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ఎమ్మెల్యే సహకారంతో, కొడకండ్ల మండల కేంద్రంలో టెక్స్‌టైల్ పార్క్ పనులను మొదలు పెడతామని సంఘ అభివృద్ధి కోరకు కృషి చేస్తానని అన్నారు. తన గెలుపునకు సహకరించిన పద్మశాలి సంఘ సభ్యులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, పద్మశాలి సంఘం సభ్యులు పసునూరి మధుసూదన్, వనం మొహన్, మసురం రవిందర్ మసురం మొహన్, మసురం మనోహర్, ధన్యవాదాలు తెలిపారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డీ



**రాయపర్తి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం పలు బాధిత కుటుంబ లను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. రాయపర్తి మండలం శివరామ పురం గ్రామంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న బాధిత కుటుంబ లు అయిన చిల్లముల భారతమ్మ,, నాకిర్త సోమయ్య,చెడుపాక యకమ్మ,,కుక్కల వెంకన్న,చెడుపాక వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్. ఆర్ .ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కొక్క కుటుంబనికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్. అర్. అర్. ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్, ఎల్లస్వామి,స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు జగన్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చేడుపాక ఎల్లయ్య, పార్టీ ముఖ్య నాయకులు యాకుబ్ రెడ్డి, మల్లేష్, పులిషన్ రెడ్డి, చెడుపాక యాకయ్య, నాకిర్త అశోక్, రాజేష్ పాల్గొన్నారూ.

## సింగారంలో ఘనంగా సీతారాముల కళ్యాణం



**బయ్యారం,,ఏప్రిల్ 6. ప్రజా జ్యోతి**

అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణ మహోత్సవం మండలంలో గంధం పల్లి, సింగారం గ్రామాలలో ఆదివారం సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు,హిందూ బంధువులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పల్లకిపై సీతారామచంద్రస్వామి శోభాయాత్ర ,ఊరేగింపు నిర్వహించారు. సింగారం శ్రీరామ్ యూత్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శోభాయాత్ర ,ఊరేగింపును మోహన్ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు.

## రాయపర్తి రామాలయానికి 50వేల విరాళం అందజేసిన ఎస్సార్.అర్.శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి,ఏప్రిల్ , 6(ప్రజాజ్యోతి):**
రాయపర్తి మండల కేంద్రంలోని అతి పురాతన సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకక హాజరైన ఎస్.అర్.అర్.ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.రాయపర్తి మండల కేంద్రంలోశ్రీ రామ నవమి సందర్భంగా ఆది వారం స్థానిక రామాలయం లో జరుగుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం లో ముఖ్య అతిధిగా పాల్గొని, ప్రత్యేక పూజలు చేసి, దేవాలయానికి ,కల్యాణ మహోత్సవానికి ఎస్.అర్.అర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50,000 రూపాయలు విరాళము అంద చేసిన ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు యూత్, సోషల్ మీడియా విభాగంపాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక పూజలు



**రాయపర్తి, ఏప్రిల్ , 6(ప్రజాజ్యోతి):**
మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి ఎర్రబెల్లి. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 మందికి అన్నదాన కార్యక్రమం.వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని రాయపర్తి మైలారం, కొండాపురం గ్రామాలలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు అనంతరం మైలారం గ్రామంలోఆదివారం శ్రీ రామనవమి సందర్భంగా స్థానిక రామాలయం లోఫౌండేషన్ చైర్మన్ శ్రీ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం లో ముఖ్య అతిధిగా పాల్గొని, ప్రత్యేక పూజలు చేసినరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఎస్.అర్.అర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 3000 మందికి అన్నదానం చేసి వడ్డించిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తులపై స్టేషన్లో ఫిర్యాదు



**పర్వతగిరి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి)**
పర్వతగిరి మండల అన్నారం, పెద్ద తండా గ్రామాల్లో ఎమ్మెల్యే , కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే రీతిలో05/04/2025 శనివారం రోజున కొన్ని వీడియోలను వైరల్ చేస్తూ ప్రజలకు తప్పుడు ప్రచారం తెలియజేసిన కొంతమంది వ్యక్తులపై పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి సునీల్ రావు, ఐనవోలు దేవస్థానం డైరెక్టర్ దారంపూర్ణ చందర్, పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రామచందర్, పర్వత వీల్ మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, పర్వతగిరి మహిళా నాయకురాలు మాసాని సువార్త,తొర్రి పద్మ, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి ,గొడుగు వినయ్, కొమ్ము రమేష్, వంగసాయి, బొట్ల వెంకన్న,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవం

**చిట్యాల,ఏప్రిల్ , 6(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలో బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ నేతృత్వంలో మండలంలోని అన్ని బూత్ ల అధ్యక్షుల చేతుల మీదుగా జెండా ఆవిష్కరణలు నిర్వహించారు. ఈ క్రమంలో మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ భాజపా జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడు తూ. 1951లో భారతీయ జనసంఘ్ రూపంలో మొదలైన ఈ ఉద్యమం, 1980లో అధికారికంగా భారతీయ జనతా పార్టీగా (బీజేపీగా) మారిందని, 2 సీట్లతో మొదలైన ఈ ప్రయాణం, నేడు 20 రాష్ట్రాల్లో అధికారాన్ని చేపట్టిన పార్టీగా ఎదిగిందన్నారు. ఇది నాయకుల పార్టీ కాదనికార్యకర్తల పార్టీ అని, అధికారంలో ఉండే పార్టీ కాదని..దేశానికి సేవచేసే పార్టీ అని, ఈ పార్టీ క్రమశిక్షణ, త్యాగం, దేశభక్తి అనే మూలస్తంభాల మీద నిలబడిందన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ్, అటల్ బిహారీ వాజ్‌పేయ, ఎల్కేఅద్వానీ వంటి మహానుభావులు ఈ పార్టీకి మార్గదర్శకులుగా నిలిచారన్నారు. ఇప్పుడు మన పెద్దల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, నరేంద్ర మోదీ నాయకత్వంలో2047 కల్లా 'వికసిత్ భారత్' గా మన దేశాన్ని తీర్చిదిద్దడం లక్ష్యమని, ప్రతి గ్రామంలో కమలం వికసించాలన్నారు.ప్రతి గుండెల్లో దేశభక్తి జ్వాల దహించాలి.ప్రతి బూత్ లో మన బీజేపీ జెండా ఎగురాలన్నారు. అన్నదాత పంటకే మద్దతు ధర వచ్చిందని, రైతు కష్టానికి, భూమి తపనకు..నిజమైన విలువ వచ్చిందని, రైతు శ్రమించిన పనికి గౌరవం దక్కిందని, రైతు నోటి మాటకు



గుర్తింపుదక్కింది..ఆత్మగౌరవం, స్వాభిమానం నిలబడిందన్నారు. బీజేపి ఎవరికైనా ఆపాదించిన పార్టీ కాదు. .ప్రతి వర్గానికీ మైనారిటీ అయినా మెజారిటీ అయినా తలదాచుకునే మానవత్వం చూపిన పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు సీనియర్ నాయకులు చెక్క నరసయ్య గుండ సురేష్ మండల ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల రాజు మండల కార్యదర్శి నల్ల శ్రీనివాస్ రెడ్డి బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్ ఓబీసీ మోర్చ మండలాధ్యక్షుడు అనుప మహేష్ ఎస్ టి మోర్చా జిల్లా కార్యదర్శి కేంసారపు ప్రభాకర్ ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శి వల్ల ల ప్రవీణ్ మండల అధికార ప్రతినిధి రావుల రాకేష్ గుర్రపు రవి ర్యాకం శ్రావణ్ శివ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో..కమలం పార్టీ జోరు..!

**-కేంద్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**
**-ప్రతీ గ్రామంలో కార్యకర్తల సంఖ్యను పెంచి పార్టీని మరింత బలోపేతం చేస్తా..**
**-పరకాల నియోజకవర్గ కాన్టెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల కాళి ప్రసాద్ రావు**

**సంగెం,ఏప్రిల్ 06(ప్రజాజ్యోతి):**
ఓ చాయ్ వాలా నరేంద్రమోడీని ప్రధానమంత్రిని చేసిన ఘనత భారతీయ జనతా పార్టీకే సాధ్యమని పరకాల నియోజకవర్గ బీజేపీ కాన్టెస్ట్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు అన్నారు.మండలంలోని మొండ్రాయి,ఎల్గుర్ రంగంపేట,నల్లబెల్లి, గవిచర్ల, గ్రామాలలో మండల అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాళిప్రసాదరావు మాట్లాడుతూ..రెండు సీట్లతో ప్రారంభమైన బీజేపీ నేడు దేశంలోనే బలమైన పార్టీగా ఎదిగిందన్నారు.దేశంలో ఎన్డీఏ కూటమి అధికారం లోకి వచ్చినప్పటి నుంచి ఏ రాజకీయ పార్టీ తీసుకోని విధంగా నిర్ణయాలు తీసుకుని చరిత్రనే తిరగరాసిందన్నారు.ప్రతీ కార్యకర్త క్షేత్రస్థాయిలో గ్రామాలకు వెళ్లి బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కేవలం మాయమాటలు చెప్పి కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు.ప్రతీ గ్రామంలో కార్యకర్తల సంఖ్యను పెంచి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్రంలో దొరల గడీల పాలన కూలిపోవడం ఖాయ మని జోష్యం చెప్పారు.కేంద్రప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని కోరారు.దేశంలో ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న సబ్కా సాత్ సబ్కా వికాస్,సబ్కా విశ్వాస్ మంత్రాన్ని సాకారం చేసేందుకు పార్టీ కృషి చేస్తుందన్నారు.దేశంలో నరేంద్రమోదీ పాలనను చూసి అన్ని పార్టీలో వణుకు పుడుతుందని బీజేపీ వైపు అన్ని పార్టీల నాయకులు ఆకర్షితులవుతే పార్టీలో చేరుతున్నారన్నారు.రానున్న ఎన్నికల వరకు పార్టీని మరింత బలోపేతం చేసి రాష్ట్రంలో అధికారంలోకి



తెస్తామన్నారు.పార్టీ కార్యకర్తలు,ప్రజావ్యతిరేక విధానాలను అవలంబి స్తున్న తీరును ప్రజలకు వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కుమారం స్వామి,జిల్లా కార్యదర్శి కూతురు రాజు,జిల్లా నాయ కులు దేశినేని యాదగిరి రావు,మహ్మద్ రహమ తుల్లా, బెజ్జంకి శేషాద్రి ,నాయ కులు దాసరి కుమార స్వామి ,పైండ్ల శ్యామ్, రమేష్,సింగిరెడ్డి చంద్రశేఖర్, సింగిరెడ్డి రమేష్ ,హనుమకొండ స్వామి, నీరటి రాజు,అనుముల రాజు,దాసరి నరేష్,సింగం చంద్ర మౌళి,బద్రి,కంటే కుమారస్వామి,ఏడాకుల శ్రీను, రంగు రామ స్వామి,రంగరాజు కృష్ణ,గుగులోత్ అనిల్, మురళి,చిర్ర బాబు,గంద్రాతి పాణి,పాల్గొన్నారు.

# లంబాడీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ధర్నా

**మరిపెడ,ఏప్రిల్06(ప్రజాజ్యోతి)**



లంబాడీల ఐక్యవేదిక మరిపెడ మండలం ఇన్చార్జి గూగులోతు దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో లంబాడీల ఐక్య వేదిక మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా శాంతి యుత నిరసన ర్యాలీ మరియు శాంతి యుత నిరసన ధర్నా కు రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మాకుల మన అందరికీ తెలిసిన విధంగా మాకుల భావసింగ్ బావ క్షేత్రంలో వెంకటేశ్వర స్వామి పేరు మీద పూజలు జరుగుతున్నాయి దాని పక్కనే దండి మ్యారామ యాడీ పేరు మీద ఆదివాసి గిరిజన లంబాడీలు తమ యొక్క మొక్కలను యాట పోతుల రూపంలో కోళ్ల రూపంలో చెల్లించుకుంటా ఉంటారు.అతి పురాతనమైన దండి మ్యారామ యాడీ గుడిని పెద్దగా కట్టిన పిమ్మట అట్టి దేవాలయంలో జగజ్జనని దండి మ్యారామ యాడీ పేరు మీద లేదా జగజ్జనని మ్యారామ యాడీ లేదా జగజ్జనని జగదాంబ మాత పేరు మీద విగ్రహా విష్కరణ జరగాల్సి ఉండగా ఆదివాసి గిరిజన లంబాడీలను కించపరిచే విధంగా సభ్య సమాజం ముందు లంబాడీలను అవమానించి మారెమ్మగా కొత్త విగ్రహాన్ని ప్రతిష్ట కు పూనుకున్న కారకులను వెంటనే విధుల నుండి తొలగించాలని అలాగే 40 లక్షల ఆదివాసి గిరిజన లంబాడీల మనోభావాలను కించపరిచిన సదరు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అలాగే విగ్రహా ప్రతిష్ట కేవలం జగజ్జనని దండి మారాయా యాడీ పేరు మీద లేదా జగజ్జనని మ్యారామ యాడీ పేరు మీద లేదా జగజ్జనని జగదంబ మాత పేరు మీద విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం చేయాలని కోరడం జరిగినది. లేని యెడల అట్టి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమాన్ని అడ్డుకుంటాని లంబాడీల ఐక్య వేదిక ద్వారా హెచ్చరిస్తున్నామని తెలిపారు.దీనికి సంబంధించి జిల్లాలో ఉన్న లంబాడీ కుల సంఘాల నాయకులు అందరిని సంప్రదించడం జరిగిందని అన్ని కుల సంఘాల నాయకులు వస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి లంబాడా ఉద్యోగ సంఘాలు, సేవాలాల్ నాయకులు యువకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ముల్లోకాలు మురిసేలా రాములోరి కళ్యాణం



**కోడకండ్ల రూరల్, ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి):** శ్రీరామనవమి వేడుకలను మండలంలోనీ పెద్దబాయి తండా గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సీతా రామాంజనేయా ఆలయంలో అర్చకులు సాంప్రదాయబద్ధంగా సీతా రాముల కల్యాణాన్ని జరిపించారు. దేవాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణాన్ని చూసేందుకు చుట్టూ పక్కల ఉన్న గ్రామాలు, తండాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నుల విందుగా జరిగిన సీతారాముల కళ్యాణాన్ని చూసి ఆనందించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి, యువతికి తీవ్ర గాయాలు

**హసన్ పర్తి,ఏప్రిల్ -06(ప్రజాజ్యోతి ):**



హసన్ పర్తి కేంద్రంలో నల్లగట్టు గుట్ట సమీపంలో టాటా ఏస్ గూడ్స్ వాహనం ఢీకొ నగా ద్విచక్ర వాహనం పై వెళ్తున్న ఎస్ ఆర్ కాలేజీ కి చెందిన విద్యార్థులు రమటెంకి ఉదయ్ మరియు రామశెట్టి రజిత కు తీవ్రగాయాలు కాగా సమాచారం అందుకున్న 108 అంబులెన్సు సిబ్బంది ఈయంటి నరేష్, పైలట్ ఓదెలు సంఘటన స్థలానికి చేరు కొని క్షతగాత్రులను యంజియం ఆసుపత్రి కి చేర్చారు. చేరుకున్న కొద్ది సేపటికి రామ టెంకి ఉదయ్ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. రామశెట్టి రజిత తీవ్ర గాయ లతో చికిత్స పొందుతుంది. హసన్ పర్తి పోలీసులు జరిగిన సంఘటన పై విచారణ చేపట్టారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ , 6(ప్రజాజ్యోతి):** జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బిజెపి జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగరవేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి నేతృత్వం లో ఉత్తమ విలువలతో పార్టీ కోసం ,దేశం కోసం పనిచేయాలని పిలవడం గర్వించదగ్గ విషయం అని కొనియాడారు. నేడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ ఆర్టికల్ 370 రద్దు ,అయోధ్యలో రామ మందిరం నిర్మాణం, ట్రిపుల్ తలాక్ రద్దు, సైన్స్ అండ్ టెక్నాలజీ ,ఆర్థిక సంస్కరణలు, విదేశీ దౌత్య నీతి ,జమ్ములో 370 ఆర్టికల్ ఎత్తివేత , వక్ఫ్ బోర్డు బిల్లు తో పాటు అనేక సంక్షేమ సంస్కరణలను చేస్తూ అవినీతి లేకుండా సమర్థవంతమైన పాలన అందిస్తున్నారని అన్నారు. అన్ని రాష్ట్రాల్లో రానున్న రోజుల్లో అధికారంలోకి బిజెపి వస్తుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. పార్టీ కోసం, జాతీయ భావజాలం కోసం ప్రాణ త్యాగం చేసిన వారందరికీ ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, మాజీ జిల్లా అధ్యక్షులు రావు పద్మారెడ్డి ,నాయకులు సర్వోత్తమ్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, మధుసూదన్ రావు, శ్రీకాంత్ ,శ్రీనివాస్ ,రాజ్ కుమార్ ,సత్యనారాయణ, జైపాల్ రెడ్డి ,అరణ్య రెడ్డి ,మధు, సారంగపాణి, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.